

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 1 నవంబరు 2025 పేజీలు 8


## దేశ సమైక్యత కోసం పోరాడిన..

# మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

**- ఎంపీ డీకే అరుణ**

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** దేశ సమైక్యత కోసం మొక్కవోణీ దీక్షతో పోరాడిన మహనీయుడు సర్దార్ వల్ల భాయ్ పటేల్ అని మహబూబ్ నగర్ ఎం.పి.డి. కె.అరుణ అన్నారు .సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి (జాతీయ సమైక్యతా దినోత్సవ) వేడుకల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ 2కె రన్ కార్యక్రమం లో మహబూబ్ నగర్ ఎం.పి డికె. అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి జానకి లతో కలిసి స్టేడియం గ్రౌండ్ లో 2కిలోమీటర్ల (రన్ ఫర్ యూనిటీ) రన్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ- ఏక్ భారత్ - ఆత్మ నిర్భర్ భారత్ సాధనే మనందరి లక్ష్యం అన్నారు- అప్పుడే సర్దార్ పటేల్ ఆశయాలు సాధించ్చినట్లు అవుతుందని అన్నారు- 1948 సెప్టెంబర్ 13న పటేల్ చేసిన ఆపరేషన్ పోలో తోనే స్వతంత్ర సంస్థానాలు బారత దేశంలో విలీనం జరిగినట్లు అన్నారు- పటేల్ పోరాటంతోనే తెలంగాణ ఇవాళ భారత వదేశంలో ఉందని అన్నారు- అందరికి 1947లో స్వతంత్రం వస్తే.. - మన తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17 విమోచన కలిగిందనని,. వల్లభాయ్ పటేల్ తోనే సాధ్యమైనట్లు తెలిపారు- పటేల్ సమైక్యత నినాదమే మనకు ఈరోజు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ఇచ్చిందని అన్నారు. అందుకే ఆ మహనీయున్ని మనమంతా గుర్తుంచుకోవాలి, రుణపడి ఉండాలని ఆమె అన్నారు- ప్రతి విద్యార్థి, ప్రజలు, యువకులు సర్దార్ పటేల్ గురించి వారి జీవిత చరిత్రను తెలుసుకోవాలని అప్పుడే ఈ దేశాన్ని విచ్చిన్నం చేసే కుట్రలు అడ్డుకోగల్గుతాము, అ మహనీయుని ఆశయాలు సాధిస్తాం అని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి ఏక్తా దినోత్సవం గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగానే దేశం సమైక్యంగా ఉందని,దేశ స్వాతంత్ర్యం,సమగ్రత సమైక్యత కోసం కృషి చేసిన మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. మహబూబ్ నగర్ లోని స్టేడియం గ్రౌండ్ నుంచి మొదలైన ఈ రన్ ఫర్ యూనిటీ 2కే రన్ అంబేద్కర్ సర్కిల్, అశోక్ టాకీస్, ఓల్డ్ బస్ స్టాండ్, క్లాక్ టవర్ వరకు సాగింది ఆద్యంతం.. ఆకట్టుకునేలా- దేశ సమైక్యతను చాటేలా నిర్వహించిన ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం దారి పొడవునా డప్పు చప్పుళ్ళు, దేశ భక్తి పాటలు, జై భారత్ నినాదాలతో అధ్యంతం ఆకట్టుకునేలా సాగింది స్పెషల్ ఎట్రాక్షన్ గా ఈ రన్ ఫర్ యూనిటి కార్యక్రమంలో డప్పు కళాకారుల ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి సమైక్యత రన్ లో స్వచ్ఛందంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం అధికారికంగా నిర్వహించిన ఈ రన్ లో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,యూత్‌కో ఆర్డినేటర్ కోటా నాయక్, యూనివర్సిటీ విద్యార్థులు, పలు ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల విధార్థులు యువకులు,స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, ప్రజలుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.






# ప్రైవేట్ ఆస్పత్రిలు నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**మహబూబ్‌నగర్ (వనపర్తి) సూర్య ప్రతినిధి:** ప్రైవేట్ ఆసుపత్రులు, పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010కు లోబడి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్‌హాల్లో ప్రయివేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. 2 ఆసుపత్రులు, 4 క్లినిక్‌లు, 2 డయాగ్నొస్టిక్ సెంటర్‌లు దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేసింది. రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్న సృష్టి హాస్పిటల్ వనపర్తి, మహాలక్ష్మి పాలీ క్లినిక్ వనపర్తి లకు ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న రాజు పాలీ క్లినిక్, రమేష్ పాలీ క్లినిక్ లకు కమిటీ ఆమోదం తెలిపింది. శ్రీవాసవి ఆయుర్వేద క్లినిక్, శ్రీనివాస డయాగ్నోస్టిక్, ఓంకార్ డయాగ్నోస్టిక్, పల్స్ ఆసుపత్రికి సంబంధించి బయో మెడికల్ వేస్టేజ్ ధృవీకరణ పత్రం గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పెండింగ్లో పెట్టింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలకు తు.చ. తప్పకుండ పాటించాలని, సకాలంలో రెన్యువల్‌కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రులు, క్లినిక్ లలో రేట్ ఛార్ట్స్ తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాసులు, డి ఎస్పీ ఉమా మహేశ్వర రావు, ఇతర డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామర్థ్యాలు సాధించేలా కృషిచేయాలి

**- పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**





**ఊట్కూర్ సూర్య న్యూస్:** విద్యార్థులు తమ సామర్థ్యాలను పెంచుకునేందుకు కృషి చేయాలని జిల్లా పాలనాధికారి సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక సిపిఎస్ పాఠశాలను ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నుంచి పాఠశాల వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు. నాలుగో తరగతి తరగతి గదిలో ఉపాధ్యాయురాలిగా మారి బోర్డుపై గణిత ప్రశ్నలు వేసి విద్యార్థుల నుంచి జవాబులు రాబట్టారు. విద్యార్థులు చాకచక్యంగా లెక్కలు చేయడంతో కలెక్టర్ వారిని అభినందించారు. రెండో తరగతి విద్యార్థుల జాలిఫానిక్స్ కార్యక్రమాన్ని పరిశీలించి, ఆంగ్ల నైపుణ్యాన్ని అంచనా వేశారు. యంగ్ ఓరేటర్ క్లబ్ కార్యక్రమంలో విద్యార్థులు పిక్చర్ రీడింగ్ ద్వారా షోకేస్ నిర్వహిం చారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించిన కలెక్టర్, హాజరు శాతంపై ఆందోళన వ్యక్తం చేశారు. హాజరు పెంచేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలకు రాని స్నేహితులను ఇంటికివెళ్లి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు వస్తేనే నైపుణ్యం మెరుగవుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫార్మ్ ఇవ్వాలని ఆదేశించారు. తర్వాత పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ 4, 12 సెంటర్లను తనిఖీ చేశారు. టీచర్ ఆలస్యంగా రావడంపై వివరణ కోరగా, మీటింగ్‌కు వెళ్లి రావడం వల్ల ఆలస్యం అయిందని టీచర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సిఎంఓ రాజేంద్రకుమార్, మండల విద్యాశాఖ అధికారి మాధవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుసుమ, పాఠశాల హెచ్‌ఎం, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
1 నవంబరు 2025

## పర్వతాపూర్‌లో అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ
## - ఎమ్మెల్సీ కుచ్కుల దామోదర్ రెడ్డి



**తెలకపల్లి సూర్యన్యూస్:** మండలపరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్సీ కూచికుల్ల దామోదర్ రెడ్డి ఎస్సీసబ్ ప్లాన్ కింద రూ.13 లక్షలతో వెచ్చించిన సీసీరోడ్డు, అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమి పూజ నిర్వహించారు, ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపిటిసి శివారెడ్డి గుగ్గిల ప్రకాష్ మాజీ సర్పంచ్ గుండాల శ్రీనివాసులు స్వామి లగ్నారం ఆర్ రాములు రాజు కిరణ్ అనిల్ బాలస్వామి ఫరీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన డి.కె. స్నిగ్ధ రెడ్డి



**దరూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జాం పల్లి గ్రామంలో బిజెపి కార్యకర్త నాగరాజు తల్లి సుబ్బులమ్మ అనారోగ్యంతో మృతి చెందడం తో వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులుఅర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన డి.కె. స్నిగ్ధ రెడ్డి అనంతరం గద్వాల మండలం సంఘాల గ్రామం లో బిజెపి నాయకులు సంఘాల జయరాములు అన్న అనారోగ్యం తో మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన డి.కె. స్నిగ్ధ రెడ్డి కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు జిల్లా బిజెవైయం అధ్యక్షులు మీర్జా పురం వెంకటేశ్వరరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు దరూరు కిష్టన్న,మండల అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహులు, పాండు రెడ్డి, గాంజ సాయి, మోహన్ రెడ్డి, సతీష్, ఉన్నారు.

## 2,3 తేదీల్లో పౌరాణిక నాటక ప్రదర్శనలు



**పాలమూరు సూర్య న్యూస్ :** శ్రీమిత్ర కళానాట్య మండలి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో ఈనెల 2, 3 తేదీల్లో పౌరాణిక నాటకాలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి వి.నారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం ఆవరణలో నాటకోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 417వ జయంతి సందర్భంగా పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నా మన్నారు. 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మయసభ దుర్యోధన ఏకపాత్రాభినయం, శ్రీకృష్ణ రాయబారం పూర్తి నాటకం, కౌరవ సభ, 3వ తేదీ వివిధ సంస్థలచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, బాలలచే మాకు స్వాతంత్ర్యం కావాలి లఘునాటిక ఉంటాయని తెలిపారు. జిల్లాలోని కళాభిమానులు పౌరాణిక నాటకాలు, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీమిత్రకళానాట్య మండలి ఉపాధ్యక్షులు ప్రభాకరా చారి, పాండురంగాచారి, సంయుక్త కార్యదర్శి రాంచంద్రయ్య, భాస్కరా చారి, రామా చారి, విరాట్బ్రారి, మహేష్ చారి, తిరుపతయ్య, బి.కృష్ణయ్య, సుధాకారాచారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ"



**రాజోలి సూర్య న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31) ను సర్దార్ వల్లభయ్ పటేల్ 150 వ జయంతి పురస్కరించుకొని జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖ (రాజోలి ) ఆధ్వర్యంలో యువత, రాజోలి గ్రామ అఖిలపక్ష నేతలు ప్రజలు, ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తో కలిసి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయడం జరిగింది.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం సూర్య :** మదనాపురం మండల కేంద్రంలో వివిధ గ్రామాలు అజ్జకొలు, రామన్ పాడు, తీర్మాలయపల్లి మరియు మదనాపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యేమధుసూదన్ రెడ్డి ఆదేశానుసారంగా మార్కెట్ కమిటీ చెర్మెన్ పల్లెపాగ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఐకేపీ మహిళా సంఘాలు డి ఆర్ డి ఏ -%ాజు్ౖరా% ద్వారా వానాకాలం (ఖరీఫ్) సీజన్ 2025-26 కు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ చారి, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సదగోడు మొల్గర రహదారి పునరుద్ధరణ
## - సొంత ఖర్చుతో ముందుకొచ్చిన కాంగ్రెస్ నేతల



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని జప్తి సదగోడు%-%మొల్గర రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. రోడ్డులో ఏర్పడ్డ గోతులు, కోతల వల్ల వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ పరిస్థితిని గమనించిన మొల్గర, పెద్దాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మామిళ్ళపల్లి ఆలయ చైర్మన్ నరసింహరావు, పద్మారెడ్డి, శ్రీరాములు, నారాయణలు ముందుకు వచ్చి సేవా దృక్పథంతో రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టారు. వారు తమ స్వీయ ఖర్చుతో మొర్రం పోసి రోడ్డును సరిచేసి ప్రజలకు, ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు రాకపోకలు సులభం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.దీంతో వాహనాల రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. రహదారి పునరుద్ధరించడంతో గ్రామ ప్రజలు కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పండ్లను పంపిణి చేసిన పోలీసులు



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి ,జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహంలో ఏ ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థుల్లో ఆరోగ్య స్ఫూర్తి, సేవా మనోభావం పెంపొందించడమే తమ ఉద్దేశమని ఏ ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీ నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా సంగాలలోని విశిష్ట నోబుల్ పాఠశాల నందు శుక్రవారం నాడు విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలు 2025 లో భాగంగా కస్టమ్స్ మరియు సెంట్రల్ ఎక్సైజ్ - జిఎస్టి విభాగం వారు సూపరిండెంట్ కోమలి మరియు ఇన్స్పెక్టర్ రోషన్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మన దేశ ఆర్థిక,రాజకీయ, సామాజిక పురోగతికి అవినీతి ఒక ప్రధాన అవరోధం అనే అంశం మీద నోబుల్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల చేత పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నోబుల్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి,శ్యామల,ఏ.ఓ జయ, శ్రీదేవి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నవంబర్ 15న సదర్ ఉత్సవాలు : నూతన కార్యవర్గం ఎన్నిక



**జడ్చర్ల సూర్య న్యూస్:** ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే సదర్ ఉత్సవాలు ఈ ఏడాది నవంబర్ 15న జడ్చర్ల పట్టణంలో వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతన సదర్ ఉత్సవాల కమిటీని ఏర్పాటు చేశారు. జడ్చర్ల పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద నవంబర్ 15న సాయంత్రం 5 గంటలకు సదర్ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు యాదవ సంఘం పెద్దలు తెలిపారు. పట్టణంలోని ప్రముఖులు, యువకులు, మహిళలు, యాదవ సంఘ సభ్యులు, అభిమానులు ఈ ఉత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా జడ్చర్ల సదర్ ఉత్సవాల కమిటీకి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా బండి గిరి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వంగూరి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మచ్చల శ్రీనివాస్ యాదవ్, చెట్టమోని రమేష్ యాదవ్, కోశాధికారిగా ప్రభాకర్ యాదవ్, సహాయ కార్యదర్శులుగా నిరంజన్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సభ్యులుగా చెన్నకేశవులు, అల్లే నరసింహ, పెద్దపల్లి శ్రీనివాస్ యాదవ్, హరి యాదవ్, సంపత్ యాదవ్ ఎన్నికయ్యారు. యాదవ సంఘం గౌరవాధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, విశ్వేశ్వర్ యాదవ్, రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. కొత్త కార్యవర్గం బాధ్యతలు స్వీకరించిన బండి గిరి యాదవ్ మాట్లాడుతూ , "జడ్చర్లలో యాదవ సదర్ ఉత్సవాలను మరింత ప్రతిష్టాత్మకంగా, సామాజిక చైతన్యంతో నిర్వహిస్తామని, అన్ని వర్గాల సహకారం కోరుకుంటున్నాం" అని తెలిపారు.

## "రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హామీ వట్టిదేనా?
### - అమరచింత ప్రభుత్వ ఆసుపత్రినీ పిహెచ్‌సి చేయుటలో ప్రభుత్వ నిర్లక్ష్యం
### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. అజయ్



**అమరచింత, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రినీ పిహెచ్‌సిగా మారుస్తూ 24 గంటల్లో ఇస్తానని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ యొక్క హామీ వట్టిదేనాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. అజయ్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అజయ్ మాట్లాడుతూ గత 6 నెలల కిందట రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, మక్తల్ ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరి లు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇస్తూ తక్షణమే ఆసుపత్రికి పీహెచ్సీగా మారుస్తూ జీవో ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఆ ఆసుపత్రినీ పిహెచ్సిగా మార్చలేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ దవాఖానాలో రోగులకు సక్రమమైన వైద్యమందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన చెందారు. ఆసుపత్రిలో వైద్యులు లేక, సిబ్బంది లేక మండల పరిధిలోని రోగులు అనేక అవస్థలకు గురవుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యం ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో లేక పోవడం విడ్డూరమని ఆయన విమర్శించారు. మండలంలో ప్రభుత్వ ఆసుపత్రి పేరుకు మాత్రమే ఉందని వ్యాఖ్యానించారు. ఆరోగ్యశాఖ మంత్రి హామీ ఇచ్చిన వాటిని వెంటనే అమలు అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శంకర్, మహమూద బేగం, ఆనంద్, రామ్మూర్తి, నసిర్, రాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్



**గండీడ్ మేజర్‌న్యూస్:** భూభారతిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కారం చేయాలని మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం గండేడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి తహసిల్దార్ మల్లికార్జున్ రావు, సిబ్బందితో మాట్లాడా రు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ఆర్జీలను,సాదా బైనామా దరఖాస్తులను పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు.

## అర్ధరాత్రి వేళలో ఇసుక రవాణా





**ఉండవెల్లి సూర్యన్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలకు ఇసుక రవాణా అర్ధరాత్రి వేళ్ళ జోరుగా సాగుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఇండ్ల నిర్మాణాల కోసం ఇసుక అవసరం. రాత్రి వేళలో టిప్పర్ల ద్వారా దొంగ చాటుగా వచ్చి వదిలి వెళ్ళిపోతున్నారు. పోలీసు శాఖకు తెలిసి వాళ్ల సహకారంతోనే ఇసుక రవాణా కొనసాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 44వ జాతీయ రహదారి వెంబడి ఇండ్ల నిర్మాణాలు దాబాల కోసం ఇసుక అవసరము ఉంది. పగలుపూట తోలుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతాయని సందేహంతోనే రాత్రి వేళలోగాస్తి తిరుగుతున్న ఎస్సైపోలీసులు. సహకారంతోనే దందా నడుస్తుంది అనేది విశ్వాసనీయ సమాచారం. కొంతమంది ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా నుంచి టిప్పర్లు. తెలంగాణలోని మధ్యవర్తులు అధికారులు సహకారంతో ఈ దందా నిత్యం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుకును అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది.

## అమరులైన కార్మికులకు జోహార్లు అర్పించిన టీఎస్ జెన్కో కార్మికులు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కార్మిక ఉద్యమ కార్లకు విప్లవ జోహార్లు అర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోగల శ్రీశైలం ప్రాజెక్టు గెడంగ్ గట్టు టీఎస్ జెన్కో సెకండ్ ఫ్లోర్ హౌస్ నందు శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యుత్ పౌరస్ నందు జండా ఆవిష్కరణ హెచ్ 64 యూనియన్ అధ్యక్షుడు ఓ. రామయ్య అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ. ఆయిల్ బావ దినోత్సవం సందర్భంగా జనరల్ సెక్రెటరీ బి.లక్ష్మయ్య మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం పోరాడి అమరులైన త్యాగాల ఫలితాలు ఈరోజు దేశవ్యాప్తంగా కొన్ని హక్కులను కార్మికులు సాధించుకున్నారని. ప్రధానంగాఏఐటీయూసీ ఎన్నో పోరాటాలు కార్మికుల కోసం చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జెండాఆవిష్కరణ కార్యక్రమంలో. బి మల్లికార్జున, ఎం.రామసుబ్బయ్య, ఎం.శ్రీనివాసులు, రమణ. గౌరీ. రామ సుబ్బయ్య మోష డి శంకర్. అతిథులు టీజీ సిఐటియు జనరల్ సెక్రెటరీ మల్లేష్ రెడ్డి అల్లాజి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## డిండి వాగులో చిక్కుకున్న దంపతులకు ప్రాణం పోసిన రక్షకదళం



**అచ్చంపేట సూర్యన్యూస్:** మొంథాతుఫాన్ బీభత్సంతో నాగర్ కర్నూల్ జిల్లా డిండి వాగు ఉధృతంగా ప్రవహించింది. ఈ క్రమంలో లతీపూర్ గ్రామానికి చెందిన గౌరెల కాపరి దంపతులు వరదలో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు చాకచక్యంగా స్పందించి తాడుల సాయంతో వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. రక్షణ చర్యల్లో డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐ నాగరాజు, ఎస్ఐ వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్ లింగం, లస్కర్ నాయక్ బృందం పాల్గొన్నారు. వాగులో చిక్కుకున్న దంపతులకు ఆహారం అందించి, గురువారం మధ్యాహ్నం ఒక్క గంటకు వారిని సురక్షితంగా ఇంటికి చేర్పినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు చూపిన చాకచక్యం, మానవత్వం పట్ల గ్రామస్థులు ప్రశంసలు కురిపించారు.

## మొక్కజొన్న క్వింటాకు రూ.2,104

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు శుక్రవారం 4,165మొక్కజొన్న బస్తాలు వచ్చినట్లు,క్వింటాకు గరిష్టంగా రూ.2,104ధర పలకగా,క్వింటాకు కనిష్టంగా రూ.1,502ధర, మధ్య రకానికి క్వింటాకు రూ.1,803ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

# పెద్దకొత్తపల్లి పీహెచ్సీ శిథిలావస్థలోనే..

- జిల్లా వైద్యాధికారుల మొక్కుబడి తనిఖీలపై ప్రజల్లో ఆగ్రహం
- మందుల రూము పూర్తిగా తడిసిన పట్టించుకోరా?
- విషయం మంత్రి జూపల్లి దృష్టికి వెళ్లిందా?
- సమస్య ఎప్పటికీ పరిష్కారం అవుతుందోనని మండల ప్రజల ఆవేదన





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) పరిస్థితి రోజురోజుకీ అధ్వాన్నంగా మారుతోంది. వర్షం పడితే ఆసుపత్రి ప్రాంగణం నీటితో నిండిపోతుంది. రోగులు చికిత్స కోసం వచ్చినా, ముందు వర్షపు నీటిలో దారి చేసుకుని లోపలికి వెళ్ళాల్సి వస్తోంది. గదుల పైకప్పుల నుండి వర్షపు నీరు కారుతుండటంతో రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.స్థానికులు చెబుతున్నదేమిటంటే ఆసుపత్రి భవనం బీటలు వేయడం, పైకప్పు పొరలడం, వర్షపు నీరు వార్డులలో చేరి రోగులకు తీవ్ర సమస్యలుగా మారిన, ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీ పేరుతో తరచూవస్తున్నా, వాస్తవ పరిస్థితిని గమనించకపోవడం, గమనించినా నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్ కు తెలియజేయకపోవడంపై మండల ప్రజల్లో తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఆకస్మిక తనిఖీ అంటే కేవలం సంతకం చేయడానికేనా? భవనం కూలిపోతున్నా, వర్షపు నీటిలో రోగులు చికిత్స పొందుతున్నా ఎవరికీ బాధ లేకపోవడం విచారకరం, అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు చెబుతున్నదేమిటంటే ఆసుపత్రి స్థితి చూస్తే దయ వస్తుంది. రోగులు నేలపై కూర్చొని చికిత్స పొందుతున్నారు. మరికొన్ని గదుల్లో వర్షపు నీటితో కూడిన చిత్తడి వాతావరణం వ్యాధులు మరింత పెంచేలా ఉందని అంటున్నారు. ఆసుపత్రి స్థితిని ప్రత్యక్షంగా చూసిన అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అని గ్రామస్థులు విమర్శించారు. ఇలాంటి నిర్లక్ష్య వైఖరి కొనసాగితే పీహెచ్సీ పూర్తిగా ఉపయోగించరాని స్థితికి చేరిపోతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజలు జిల్లా కలెక్టర్ స్వయంగా పీహెచ్సీని సందర్శించి, వాస్తవ పరిస్థితిని తెలుసుకుని, తక్షణ మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## జడ్చర్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్

- మాస్టర్ప్లాన్ రూపకల్పనకు వివిధ శాఖలు తగిన సమాచారం అందించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** అమృత్ 2.0 పథకం క్రింద జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధితశాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో(కలెక్టరేట్) డి.టి.సి.పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, సంబంధిత శాఖల అధికారులకు,మున్సిపల్ కౌన్సిలర్ లకు,వివిధ శాఖల అధికారులకు జడ్చర్ల మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని,మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన సమాచారం వివిధ శాఖలు నవంబర్ 7 లోగా అందించాలని అన్నారు. పట్టణ ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్లు రూపొందించవచ్చని, నూతన డేటాను ఎస్ ఆధారిత ప్లాన్లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి ప్రతిబింబించేలా అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర సదుపాయాలు ప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జడ్చర్ల పట్టణ పరిధిలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, మునాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని అన్నారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,అదనపు ఎస్.పి.రత్నం,జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కావేటి పుష్పలత,మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు



**నవాబుపేట సూర్యన్యూస్:** మోంథా తుఫాన్కు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు అన్నారు.శుక్రవారం మాడెమోని నరసింహులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. మాడెమోని నరసింహులు మాట్లాడుతూ మోంథా తుఫాన్ వల్ల మండల వ్యాప్తంగా చేతికి వచ్చిన వరి,మొక్కాపత్తి పంటలు దెబ్బతిన్నాయని, దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, మండల వ్యాప్తంగా దాదాపు 3వేల హెక్టార్ లలో వరి పంట నేలకొరిగిందని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10వేల నష్టపరిహారం చెల్లించాలని,మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని,తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని, ప్రభుత్వం సూచించిన ధరల ప్రకారమే వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. మాజీ ఎంపీపీ అనంతయ్య,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, తాహేర్, మెండే అంజయ్య, మాందువాద నరసింహులు, గిరి, మల్లెపాగ నరసింహులు, రమేష్, శేఖర్ రెడ్డి, శ్రీశైలం, చందు, ఫయాజ్, ఇర్ఫాన్, మోటార్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

### పేరు మార్పు

మోకురాల బన్నీ D/0 మోకురాల సాయిబాబుగా, ఉన్న పేరును మోకురాల హారిక D/0 మోకురాల సాయిబాబుగా మార్పుట గురించి అన్నిరికార్డుల ప్రయోజనం కోసం కోరడమైనది. చిరునామా ఇంటి నెంబర్ 1-61/అ, గ్రామం : మామిళ్ళపల్లి, మండలం: ఉప్పునుంతల, రాష్ట్రం :తెలంగాణ, జిల్లా :నాగర్ కర్నూల్, రాష్ట్రం: తెలంగాణ, పిన్ కోడ్ :509385, ఫోన్ నెంబర్ : 93810 70140

## వ్యాసరచన పోటీల్లో మెరిసిన ఆణిముత్యం : రాష్ట్రస్థాయికి ఎంపిక



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని 10వ బెటాలియన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో "విద్యార్థులలో మాదకద్రవ్యాల నివారణ" అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని పి.సఫియా మొదటి బహుమతిని కైవసం చేసుకున్నది. ఈ పోటీకి ఈ జోగులాంబ గద్వాల జిల్లాలోని అనేక పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా యువతలో మాదకద్రవ్యలపై దుర్వినియోగాన్ని అరికట్టడానికి దాని అంతర్దృష్టి వాదనలు, స్పష్టమైన ప్రదర్శన మరియు ఆచరణీయ సూచనల కోసం సఫియా రాసిన వ్యాసం ఎంతగానో ప్రశంసించబడింది. అధికారిక అవార్డు ప్రదానోత్సవంలో, 10వ బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు చేతుల మీదుగా బహుమతిని అందుకున్నది. ఈ బహుమతి గెలుపొందిన పి.సఫియాకు పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపిక అవడంఅన్నది మనపాఠశాల అవునత్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషించినందుకుగాను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరెస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్, మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**బిజినపల్లి సూర్య న్యూస్:** మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలెర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసంలో దశమి రోజు శుక్రవారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణఉత్సవం వేద మూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రోచరణాల మధ్య నిర్వహిం చారు. స్వామివారి కల్యాణోత్సవంలో వివిధ కైంకర్యాలు బ్రాహ్మణులచే నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు వేద ఆశీర్వచనం, స్వామివారి తలంబ్రాలు, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ దేవాలయంలో ప్రతిరోజు శ్రీ సత్యనారా యణ స్వామి వ్రతాలు, వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కోరిన భక్తులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పూజా సామాగ్రిని తమ వెంట తెచ్చుకోవా లని సూచించారు. వివరాలకు ఆలయ సిబ్బంది సెల్ నెంబర్ 7981707326 లో సంప్రదించాలని ఆలయ చైర్మన్ విష్ణుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మనూసాని విష్ణుమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు, అర్చకులు జయంత్, దేవాలయ సిబ్బంది ఆర్. శివకు మార్ బాబయ్య, స్వామివారి సేవకులు పాలెం జగదీష్, భక్తులు ,మహిళలు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి

**- అవగాహన సదస్సులో సీనియర్ సిఆర్పిలు పద్మ, చిట్టెమ్మ**



**లింగాల సూర్య న్యూస్:** స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలు ఆర్థిక స్వలాంబన సాధించి స్వశక్తితో ఎదగాలని సీనియర్ సిఆర్పిలు పద్మ, చిట్టెమ్మ లు అన్నారు. శుక్రవారం లింగాలలోని చెంచు మహిళ సమాఖ్య భవనంలో మహిళా సంఘాల సభ్యులకు పొదుపు సంఘాల ఆవశ్యకత-నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను చైతన్యపరిచి వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మండల మహిళా అదేవిదంగా మండల చెంచు సమాఖ్యలు పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. పొదుపు సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పూరో అభివృద్ధి చెందుతుందని అన్నారు. పొదుపు చేసుకొని తమ జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్లన్నారు. గ్రామ సంఘాలు తరచుగా సమావేశమై సంఘాల నిర్మాణం, వాటి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించు కోవాలని సూచించారు. మహిళలు ఆర్థిక సాధికారికత సాధించేందుకు గ్రామ సంఘాల పాటుపడాలన్నారు. స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడడంతో పాటు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. ఎపిఎం విజయ, సిసి రూప్ సింగ్, అకౌంటెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

**- గ్రామాలలో క్రీడలు దూరం.. నెరవేరని లక్ష్యం**



**నర్వ సూర్య న్యూస్:** గ్రామీణ పట్టణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిర్వహణ లేక నిరూపయోగంగా మారాయి. ఒక్కో మైదానానికి రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు ఖర్చు చేశారు. గ్రామాలలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు కొన్ని ఉపయోగం లో లేకుండా పోయాయని, అప్పటి ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాంగణాలు హడావుడిగా నిర్మించిందని ఆరోపణాలు వ్యక్తమయ్యాయి. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం అనే బోర్డులు కనిపిస్తున్న అందులో ఆడుకునేందుకు ఆట పరికరాలు కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమావుతున్నాయి. నిర్వహణ లేక కొన్నిచోట్ల క్రీడా పరికరాలకు తుప్పు పట్టి పోగా, మరికొన్ని చోట్ల వాటి అడ్రసు లేదు. మైదానాలలో పిచ్చి మొక్కలు గడ్డి మొలిచాయి.



కొన్ని గ్రామాలలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులు ఉపయోగించుకుంటున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో లక్షలు వేచించి ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులకు పూర్తిస్థాయిలో ఉపయోగం కలగడం లేదని విమర్శలు వ్యక్తమయ్యాయి. కొన్ని గ్రామాలలో ఆట స్థలాలు ఏర్పాటుకు స్థలం లేకపోవడంతో గ్రామానికి దూరంలో ఏర్పాటు చేసి బోర్డులు పెట్టి చేతులు దులుపుకున్నారని విమర్శలు లేకపోలేదు. గ్రామానికి దూరంలో ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు క్రీడాకారులు ఎక్కడికి వెళ్లలేక క్రీడలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్ని మండలం చర్చనియాంశంలో ఉంది. క్రీడాకారుల కోసం వాలీబాల్, ఖోఖో, బాస్కెట్బాల్, షటిల్, కబడి తదితర క్రీడలు ఆడేందుకు ఆట పరికరాలు అందుబాటులో ఉంచినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఆడుకోవడానికి ఆటపరికరాలు అందజేయడం జరిగింది. ఇప్పుడు ఆట పరికరాలు కూడా ఉన్నాయో లేదో తెలియని పరిస్థితి చెప్పుకోలేక పోలేదు. ఊరికి దూరంగా క్రీడా ప్రాంగణాలు గ్రామీణ ప్రాంతాలలోనూ యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. మండలంలో రాజు పల్లి, ఎల్లంపల్లి, కొత్తపల్లి, రాంపూర్ తదితర గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు గ్రామాలకు దూరంగా ఉండడంతో క్రీడాకారులు అక్కడికి వెళ్లి ఆటలు ఆడడానికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రాజు పల్లి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఊరికి కిలోమీటర్ దూరంలో ఏర్పాటు చేయడం అక్కడికి ఒక్క యువకుడు గాని ఒక్క విద్యార్థి కూడా ఎల్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో లక్షలు వేచించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన వినియోగంలో లేకపోవడంతో లక్షల రూపాయలు వృధా అయిపోతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు గ్రహించి తక్షణమే క్రీడా ప్రాంగణాలను వృద్ధిలోనికి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# పేట తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న వివిధ దస్త్రాల గురించి ఆరా తీశారు. అలాగే స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్లు, సాదా బైనామా దరఖాస్తులతో పాటు భూ భారతి దరఖాస్తుల గురించి తహసిల్దార్ అమరేంద్ర కృష్ణను అడిగి తెలుసుకున్నారు. నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సేకరణ ఎంతవరకు వచ్చిందని, ఇంకా ఎంత మంది రైతులతో భూమిని సేకరించాల్సి ఉందని అడిగారు. రైతులతో విల్లింగ్ తీసుకుని భూ సేకరణ ను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. అయితే తహసిల్దార్ కార్యాలయంలో ఒక వైపు నిల్వ చేసిన ఫైళ్ళ మూటలను చూసి వాటిని తీసేయాలని తహసిల్దార్ కు సూచించగా అవి తమ కార్యాలయానికి చెందిన ఫైల్స్ కాదని, విద్యాశాఖ కు చెందినవని తహసిల్దార్ తెలపడంతో వాళ్ళ ఫైల్స్ వాళ్ళ కార్యాలయంలోనే పెట్టుకోవాలని, ఇక్కడ ఎందుకు వేశారని అసహనం వ్యక్తం చేస్తూ విద్యా శాఖ కార్యాలయ ఉద్యోగిని పిలిపించి ఆ ఫైల్స్ ను తీసుకెళ్లాలని ఆదేశించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో తాళం వేసిన గదిలోనూ కొన్ని ఫైల్స్ ఉన్నాయని, వాటిని కూడా తీసుకువెళ్లాలని సూచించగా తమ కార్యాలయంలో స్థలం లేకపోవడంతో వాటిని ఇక్కడ పెట్టామని విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ తెలపగా, అవన్నీ ఏమీ చెప్పవద్దని, వెంటనే వాటిని తీసుకు వెళ్ళాలని కలెక్టర్ తేల్చి చెప్పారు. జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఇలా ఉంటే ఎలా అని, కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యాలయం పక్కనే ఖాళీగా ఉన్న స్థలం ఎవరిదని? ప్రభుత్వానిదే అయితే అక్కడ కొత్త భవనాలను నిర్మించుకోవచ్చు అని తహసిల్దార్ కు తెలిపారు.

# వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులని ఆదుకోవాలి

**- ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం మరియు ప్యాకెట్ ధర 600 ఇవ్వాలి**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వివి నరసింహ**



గద్వాల సూర్య న్యూస్ : నడిగడ్డ ప్రాంతమైన గద్వాలలో ప్రతి సంవత్సరం 30 వేల మంది రైతులు 50 వేల ఎకరాలలో సీడ్ పత్తి పంట సాగు చేస్తున్నారని ఈ సంవత్సరం కూడా 46వేల ఎకరాలలో 30 వేల మంది రైతులు సిడిపత్తి సాగు చేయడం జరిగిందని అకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నదని ఎకరానికి సుమారు ఐదు నుంచి ఆరు క్వింటాలు దిగుబడి రావాల్సి ఉండగా. అకాల వర్షాల వల్ల పుప్పడి మొత్తం రాలిపోయి కాపు తగ్గిందని దీనివల్ల ఎకరాకు కేవలం రెండు నుంచి మూడు నాలుగు క్వింటాలలోపే దిగుబడి వచ్చే అవకాశం ఉందని.దీనివల్ల రైతంగం పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వచ్చిందని అందులో భాగంగా ఈరోజు రైతు సంఘంగా గట్టు మండలంలోని రైతుల పొలాలను పరిశీలన చేసి రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ సంవత్సరం కంపెనీలు ఆర్గనైజర్లు రైతులకు విత్తనాలు ఇచ్చి పెట్టుబడి సాయం ఇవ్వలేదని ప్రతి సంవత్సరం విత్తనాలు ఇచ్చిన వెంబడే ప్రతి ఎకరాకు లక్ష రూపాయలు దాకా పెట్టుబడి సాయం ఇచ్చేవారని ఇది కంపెనీ వ్యవసాయం కమర్షియల్ పంట కాబట్టి. కానీ ఈ సంవత్సరం కంపెనీలు ఆర్గనైజర్లు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకుండగా నిర్లక్ష్యం చేశారని దీని ఫలితంగా రైతాంగ మొత్తం వడ్డీ వ్యాపారస్తుల ఆశ్రయించి అధిక వడ్డీకి రుణాలు తెచ్చుకొని పెట్టుబడులు పెట్టారని తీరా వర్షాల వల్ల పెట్టుబడి సాయం కూడా వచ్చే పరిస్థితి లేదని. ఇంత జరుగుతున్న కూడా ప్రభుత్వం దీనిపై బాధ్యత రహితంగా ఉందని రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన కంపెనీలు ఆర్గనైజర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉండగా నిమ్మకు నీరు ఎత్తునట్టుగా వ్యవహరించారని. తక్షణమే జిల్లా యంత్రంగా దీపై స్పందించి నష్టపోయిన పంటను అంచన వేసి ఎకరాకులక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించి ప్యాకెట్ ధర 600 రూపాయలు చెల్లించాలని, పండించిన పంటను ఎలాంటి షరతులు లేకుండా మొత్తం కొనాలని. జిన్నింగ్ ఖర్చులు కంపెనీలే భరించాలని పంటలకు బీమా సౌకర్యం కల్పించాలి.అలాగే రైతు కంపెనీకి మధ్య రాతపూర్వక ఒప్పందం అగ్రిమెంట్ ఉండాలి. మూడు నెలల్లోపు రైతులకు డబ్బులు చెల్లించాలి. అలాగే ఎకరాకు వడ్డీ లేని రుణాలు రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు నర్సింలు ఈరన్న తిమ్మప్ప చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూర్ భూమి కబ్జా - తహసీల్దార్‌కి గ్రామస్తుల ఫిర్యాదు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ స్టేజి వద్ద శ్రీశైలం%-%హైదరాబాద్ హైవే సమీపంలోని సర్వే నంబర్ 213లో ఉన్న 39 గుంటల భూమి కొంతమంది నాయకుల చేత కబ్జాకు గురైందని గ్రామస్థులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం మండల తహసీల్దార్ అద్దంకి సునీతకు గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. గ్రామస్థుల వివరాల ప్రకారం, ఆ భూమి అనేక సంవత్సరాలుగా గ్రామ మేకల%-%గొర్రెల సంత కోసం వినియోగించబడుతోందని తెలిపారు. ఆ భూమి పూర్వంలో గ్రామానికి చెందిన పుణ్యమూర్తి సత్తమ్మకు చెందినదని, ఆమెకు వారసులు లేని కారణంగా మరణానంతరం కొంతమంది నాయకులు నకిలీ పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేసి ప్లాట్లు అమర్చి విక్రయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.ఎన్నో సంవత్సరాలుగా సంత కొనసాగుతున్న ఆ భూమిని గ్రామ పంచాయతీకి కేటాయించి ప్రజా ప్రయోజనాల కోసం రక్షణ చర్యలు చేపట్టాలని వారు తహసీల్దార్‌ను కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, నాయకులు వెంకటేష్, బాలరాజు, నాగార్జున, గోస్కకే బాలరాజు, శ్రీను, ప్రహ్లాద్, నాగరాజు, అంజి తదితరులు ఉన్నారు.

## విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం అందించాలి
## మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల,సూర్య న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థినీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లింగాల లోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి రికార్డులను, స్టాక్ రూమ్ లో నిత్యవసర సరుకులను పరిశీలించారు. తరగతి గదులతో పాటు వంటగది పరిశుభ్రత పాటించాలని సూచించారు. బోధన సిబ్బందితో సమావేశ మై పలు సూచనలు చేశారు.విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని అన్నారు. విద్యార్థినిలు ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకొని వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా చూడాలని అన్నారు. మెరుగైన విద్యా బోధనతో చూడాల్సిన బాధ్యత బోధన సిబ్బందిపై ఉందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాల శుభ్రత గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు



**పాలమూరు సూర్య న్యూస్:** ఏఐటిసి 106వ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి రాష్ట్ర కోశాధికారి, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఏఐటియుసి శ్రేణులు, ఆస్పత్రి కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ రెగ్యులర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు ఎర్ర చొక్కాలు, మహిళా కార్మికులు ఎర్ర చీరలు ధరించి డప్పు దరువులతో మహిళల కోలాటం నృత్యాలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని 1920లో ఏఐటీయూసీని లాలాలలజపతిరాయ్ బిపిన్ చంద్రపాల్ లాంటి యోధులు స్థాపించారని, స్వాతంత్ర పోరాటంలోనూ విప్లవ పంథాలో ఉద్యమించి బ్రిటిష్ ముష్కరులను తరిమి కొట్టిన ఘనత ఉందని, నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కులు సంక్షేమం కోసం చేసిన పోరాటాలను వివరించారు. హక్కుల సాధన పోరాటం వల్లే సాధ్యమని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగ పద్ధతిలో లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉద్యోగ క్రమబద్ధీకరణకై మరో సంగ్రామానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ జిల్లా మెడికల్ యూనియన్ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, జిల్లా కోశాధికారి భాస్కర్, బ్రాంచ్ నేతలు పాల్గొన్నారు.

## బీసీల మద్దతు బిజెపి అభ్యర్థికే: ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప

**గండీడ్ మేజర్ న్యూస్:** జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా తెలంగాణ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మత్స్య,పశుసంవర్ధక,పాడి పరిశ్రమల శాఖ మంత్రి ఎస్పీ సింగ్ బాగాల్ జి, జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ జూబ్లీహిల్స్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి బీసీల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని అన్నారు. బీసీల అభివృద్ధి కోసం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అన్నారు.ముదిరాజులందరూ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా సమావేశానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



ఎన్.దివాకర్, ముదిరాజ్ సంఘం నాయకులు అందే బాబయ్య, సదానంద్ ముదిరాజ్, జగదీష్ ముదిరాజ్, నగేష్ ముదిరాజ్, దీపిక ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల ముసుగులో మొర్రం దందా

**కృష్ణ సూర్య న్యూస్ :** మూడు ట్రిప్లకు అనుమతి పొంది, మూడు టిప్పర్లతో మొరం అక్రమంగా రవాణా నిర్వహిస్తున సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలో శుక్రవారం కొనసాగుతుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఖాన్ దొడ్డి గ్రామంలో ప్రభుత్వం భూములో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం రవాణా నిర్వహిస్తున్నారు. దింతో స్థానికులు గతంలో మొరం రవాణా అరికట్టాలని మండలం తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందచేసిన మండలం తహసీల్దార్ పట్టించుకోవడం లేదని దింతో స్థానికులు మొరం టిప్పర్లు ముందు బైటయించిన ఫలితం లేకుండా పోయింది, దింతో అక్రమదారుడు, మండలం బెస్మెంట్ అవసరం నిమిత్తం తహసీల్దార్ అనుమతి మొరకు మూడు ట్రిప్ల మొరం తరలించేందు ప్రభుత్వం ఖజానాకు రుసుము చెలించి, మూడు టిప్పర్ల ద్వారా అక్రమంగా ప్రతి రోజు పదుల సంఖ్య టిప్పర్ల ద్వారా మొరం రవాణా చేస్తూ ప్రభుత్వంమ ఖజానాకు గండి కొడుతున్నారు. ప్రతి రోజు వివిధ గ్రామాలకు చెందిన ఒక్కరిద్దరి పేరా మీద మొరం అనుమతి పొంది రియల్ ఎస్టేట్ లకు, కర్ణాటక రాష్ట్ర తదితరులు సరిహద్దులకు తరలించి లక్షలో అక్రమంగా సంపాదన చేస్తున్నారు, ఖాన్ దొడ్డి గ్రామస్తులు ఉన్నా బిటి రోడ్డు మొరం టీప్పర్ల వల్ల గుంతలమంగా ఏర్పడి ఇబ్బందులు పడుతున్నమని పలు మార్లు అధికారులకు వినవించుకున్న ఫలితం లేదని



గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా తరలిస్తున్న మొర్రం ఈ విషయం పై మండలం తహసీల్దార్ శ్రీనివాస్ సూర్య దినపత్రిక వివరణ కోరగా ఖాన్ దొడ్డి గ్రామం నుండి మూడు ట్రిప్లకు మాత్రమే మొరం తరలించేందుకు అనుమతి ఇచ్చిన విషయం వాస్తవమే కాని మూడు టిప్పార్లతో మొరం రవాణా చేస్తున్న విషయం మా దృష్టిలో రాలేదు అయన అన్నారు. మండలంలోని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా మొర్రం తరలిస్తున్న కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.

## తుఫాన్ ముంచింది మొక్కజొన్న రైతుల ఆశలు కొట్టుకుపోయాయి.
### మండలంలో మొక్కజొన్న చేతికొచ్చిన పంట వర్షార్పణం.

**- లక్షల నష్టం, అధికారులు నిర్లక్ష్యం**

**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల రైతుల కష్టార్జితాన్ని ముంతా తుఫాన్ భారీ వర్షం నీటమునిగించాయి. చెమటోడ్చి సాగుచేసిన మొక్కజొన్న పంట ఇప్పుడు బురదలో తలమునకలైపోయింది. నెలల తరబడి చేసిన శ్రమ, అప్పులు, ఖర్చులు ఒకే వర్షంతో మాయమైపోయాయి.వర్షం కారణంగా మైదానాలు ముంచెత్తడంతో పంట పూర్తిగా కూలిపోయింది. కాళ్లమీద నిలవలేని స్థితిలో ఉన్న మొక్కలు నేలకే అతుక్కుపోయాయి. తడిసిన మొక్కజొన్నను ఎవరూ కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు.బ్యాంకుల నుండి అప్పు తీసుకుని సాగు చేశాం. కిలోకు మూడింట రెండు భాగం కూడా రాకుండా పంట నష్టపోయింది. అధికారులు వస్తే చూసి వెళ్తున్నారు కానీ సహాయం గురించి మాట కూడా ఉండడం లేదు, అని పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన రైతు వాపోయాడు.వర్షం తగ్గిన తరువాత పంటను సేకరించడానికి వెళ్లిన రైతులు నిస్సహాయంగా ఆగిపోతున్నారు. తడిసిన మొక్కజొన్న ఎండకపోవడంతో పూర్తిగా పాడైపోతోంది. వేల రూపాయల విలువైన పంటను పశువులకు ఆహారంగా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.మండల పరిధిలో పరిధిలో వందల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు నష్టపోయినట్లు రైతులు చెబుతున్నారు.



తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండడంతో రైతులు లక్షల్లో నష్టపోయారని అంచనా.రైతుల దుస్థితి చూసి కూడా వ్యవసాయ శాఖ అధికారులు కేవలం పర్యటనలకే పరిమితమవుతున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.చూసి వెళ్తారు, కానీ ఎవరికి ఎంత నష్టం జరిగిందో, ఎలా పరిహారం ఇవ్వాలో ఎవరూ మాట్లాడడం లేదు, అని మరొక రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు సరైన పరిహారం అందించాలని, పాడైపోయిన పంటను కొనుగోలు చేసే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## పదవి విరమణ దారులకు ఘన సన్మానం

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** పదవీ విరమణ పొందుతున్న జిల్లా సహకార అధికారి,ఇంచార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి,గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పి.డి.శారద లకు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో శుక్రవారం జిల్లా యంత్రాంగం తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు మెమెంటో ,శాలువాలతో ఘనంగా వారిని సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కార్యక్రమంలో మాట్లాడుతూ ముగ్గురు అధికారులు జిల్లాలో తమ పదవీ కాలంలో తమ శాఖలకు సంబంధించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు అమలు లో అత్యుత్తమ పని తీరు కనపర్చారని జిల్లా కలెక్టర్ వారి సేవలను ప్రశంసించారు. వారి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంత ఆరోగ్యమైన జీవితం గడుపుతూ వారి అనుభవం ఆయా శాఖలకు మార్గదర్శిగా ఉండేలా చురుగ్గా ఉండాలని



కోరారు.వారిని పలువురు అధికారులు,ఆయా శాఖల సిబ్బంది వారిని సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,డి.ఆర్.డి.ఓ నర్సింహులు, సమాచార, పౌర సంబంధాల శాఖ ఏ.డి.శ్రీనివాస్,జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ ,కలెక్టరేట్ ఏ. వో సువర్ణ రాజ్ తదితరులు పాల్గొని సన్మానించారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి




**కోడేరు, సూర్య న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ శుక్రవారం కోడేరు మండలం లోని పసుపుల యుపిఎస్ పాఠశాల, కేజీబీవీ, కోడేరు మోడల్ స్కూల్ పాఠశాలల ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బోధనాభ్యాసన సామాగ్రి, విద్యార్థుల యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు . మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారంగా అందించాలని, పౌష్టికార భోజనం పెట్టాలని ప్రభుత్వం చేపట్టిన మధ్యాహ్నం భోజన పథకంలో నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా తరగతి వారిగా విద్యార్థుల మరియు టీచర్ల యొక్క దినచర్య డైరీలను, పాఠశాల రికార్డ్ లను పరిశీలించారు. విద్యార్థులు అందరు రెగ్యులర్గా వచ్చే విధంగా కృషి చేయాలని వెనుకబడిన విద్యార్థులపై శుద్ధ తీసుకోవాలని 10వ తరగతి విద్యార్థులు కు స్పెషల్ క్లాస్ నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించి 100 శాతం రిజల్ట్ తీసుకొచ్చే విధంగా కృషి చేయాలి అన్నారు. అదేవిధంగా కోడేరు మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ కోడేరు పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జి.రామచంద్రారెడ్డి రిటైర్మెంట్ ఫంక్షన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల సిబ్బంది జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ శర్మ, కేజీబీవీ స్పెషలాఫీసర్ కవిత, జిల్లా అధికారి జి సి డి ఓ శోభారాణి, కేజీబీవీ పాఠశాల సిబ్బంది, సి ఆర్ పి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంట నష్టం నమోదు ప్రక్రియ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఉప్పునుంతల మండలంలోని పలు గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం సంభవించింది. వరి, పత్తి, పల్లీ వంటి పంటలు విస్తారంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ ఆదేశాల మేరకు ఏఈఓ అధికారులు పంట నష్టాల నమోదు ప్రక్రియను కొనసాగిస్తున్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు పెనిమిల్లా ఏఈఓ సంతోష్ నాయక్ సీబీ తండా, పూర్య తండా గ్రామాలను, కొరటికల్ ఏఈఓ చిన్యా నాయక్ కొరటికల్ గ్రామాన్ని, ఉప్పునుంతల ఏఈఓ మంజుల ఉప్పునుంతల గ్రామాన్ని సందర్శించి తుఫాన్ ప్రభావిత రైతుల పంట పొలాలను పరిశీలించారు. అధికారులు స్వయంగా రైతుల పేర్లు, పంట నష్టం వివరాలు సేకరించి నమోదు చేశారు.రైతులను ధైర్యం చెబుతూ అధికారులు మాట్లాడుతూ, "పంట నష్టంపై వివరమైన నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తాం. నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సహాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు.

## వరి పంటలను పరిశీలించిన కెవికె శాస్త్రవేత్తలు



**మక్తల్ సూర్య న్యూస్ :** మండల శివారులో క్వాలిటీ విత్తనాల పంపిణీ పథకం ద్వారా సాగు చేయబడిన వరి పంటలను కెవికె శాస్త్రవేత్తలు వరిశీలించారు. క్షేత్ర దినోత్సవం నిర్వహించి, పంట దిగుబడి వచ్చిన అనంతరం వచ్చిన ధ్యానం గ్రేడింగ్ చేసి నాణ్యమైన విత్తనంగా చేసి మిగతా రైతులకు మరొక పంటకు తక్కువ ఖర్చు తో విత్తనంగా అందించాలని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని కేవికే శాస్త్రవేత్తలు వ్యవసాయాధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సైదయ్య, ఈశ్వర్ రెడ్డి ఏడిఏ శ్రీనాగేష్ కుమార్ ఏవోలు మిథున్ చక్రవర్తి,సుదర్శన్ గౌడ్,ఏఈఓ లు విజయ్, యోగేశ్వర్ రెడ్డి,రైతులు దాసర్ దొడ్డి వెంకటప్ప, బసిరెడ్డి,రాంరెడ్డి,మధుసూదన్ రెడ్డి,టి సుదర్శన్ రెడ్డి, కూర్మిరెడ్డి, దండు రాంరెడ్డి, శాంతిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరులు చేసిన తాగ్యాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ వార్షికోత్సవలలో భాగంగా శుక్రవారం రోజున టు కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించచడం జరిగింది. ఈ సందర్భంగా మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల తాగ్యాలను ప్రతి ఒక్కరూ స్పందించుకోవాలని సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేసిన కృషి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాములు మండల అఖిల పక్షం నాయకులు మండల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

### - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారు బాబు





**నాగర్‌కర్నూల్, ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారు బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారు బాబు మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధి పేరుతో ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం 7 శాతం మాత్రమే విద్యారంగానికి కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని విమర్శించారు. తెలంగాణలో 90% మంది విద్యార్థులు బలహీన వర్గాలకు చెందినవారని, ప్రభుత్వం 8600 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెండింగ్‌లో ఉంచడం వల్ల పేద విద్యార్థులు చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు బంద్‌లు చేపట్టే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల్లో గురుకులాల్లో 83 మంది విద్యార్థులు మృతి చెందారు. ఈ మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి అని అన్నారు. కామన్ మెనూ కార్యక్రమం సరిగా అమలుకాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తరువాత ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేశ్ రెడ్డి పీఏ సంఘటన స్థలానికి వచ్చి విద్యార్థుల వినతిపత్రం స్వీకరించి, సమస్యను అధికారుల ద్వారా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భరత్, కన్వీనర్ రమేష్, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, శివ, మహేష్, విష్ణు, భరత్, వినయ్, భీమయ్య, చరణ్, డానియల్, జీవన్, జిల్లా గర్ల్స్ ఇంచార్జ్ కీర్తన, లావణ్య, స్వాతి, అబిత తదితర ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వ అండ : కాంగ్రెస్ నాయకులు కొల్లే ఈశ్వర్

### మరికల్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

### - మంత్రి జూపల్లికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు



పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్: మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కాకం లింగస్వామి కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 27,000 ఆర్థిక సహాయం మంజూరైంది.ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన లింగస్వామి కి అధిక బిల్లు రావడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మాజీ వార్డ్ మెంబర్ కొల్లె ఈశ్వర్ విషయం మంత్రి జూపల్లి కృష్ణారావు కి, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కి తెలియజేశారు. వారి సిఫారసుతో సీఎం సహాయం మంజూరైంది. మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శుక్రవారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ , కొల్లె ఈశ్వర్ తొ కలిసి లబ్ధిదారునికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు చిన్న చిన్న రోగాలకే అధిక బిల్లులు వసూలు చేస్తున్నాయి. పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో ప్రాణాలు కోల్పోకుండా సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు పేదల సమస్యలకు తక్షణ స్పందనతో అండగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎం.డి. అల్లాద్దీన్, నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు.....

### సిపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం....



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సమస్త (సెర్ప్) ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రైమాతుల్లా చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. రైతులు తాము పండించిన వరి ధాన్యం పంటను మద్దతు ధరకు అమ్ముకునేందుకు ఐకెపి వారి కొనుగోలు సెంటర్ ను ప్రారంభం చేయడం, మరియు ఈరోజు నుండి వరి ధాన్యం కొనుగోలు జరుగుతుందని అరుణ గ్రామైఖ్య సహకార సంఘం సిపూర్ వారు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహిమతుల్లా మాట్లాడుతూ రైతులు వర్షాలకు భయపడి ప్రైవేట్ దళారుల కు తక్కువ ధరకు అమ్మవద్దని, దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం మద్దతు ధరకు అమ్ముకోవాలని కోరారు. ప్రభుత్వం మద్దతు ధర ఏ గ్రేడు 2389, బి గ్రేడు 2369 రూపాయలకు కొనడం జరుగుతుందని, రైతులందరూ కూడా ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి, తాసిల్దారు మల్లారెడ్డి, ఆర్ ఐ మల్లేష్, ఏపీఎం చంద్రశేఖర్, సీసీ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, రవీందర్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,రాములు గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆంజనేయులు, కథలప్ప వి వో ఏ సిహెచ్ గోపాల్, గ్రామ సంఘం లీడర్లు సిహెచ్ మల్లేశ్వరి, వడ్ల సుగుణమ్మ, రాజశేఖర్ గౌడ్, అంజలయ్య, రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం : జిల్లా ఎస్పీ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రక్తదానం ప్రాణ దానంతో సమానమని నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు.శుక్రవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరై, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుంది. పోలీస్ అమరవీరుల స్మరణోత్సవాల సందర్భంగా పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు పోలీసు సిబ్బంది ఇలా 92 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని, వారు స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ గారు అన్నారు. అలాగే, విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదని, వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు లేదా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్నవారికి ప్రాణ రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య,సి ఐ లు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్ ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, నరేష్, రాము, రాజా శేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు, తులసిన్య బ్లడ్ బ్యాంక్, స్టాఫ్, ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 26న చలో ఢిల్లీ - జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో -ఆర్డినేటర్ - బ్యాగరి వెంకటస్వామి



**పాలమూరు సూర్య న్యూస్:** జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చలోఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా బుధవారం ఆవిష్కరించామని తెలిపారు. పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయస్థాయిలో మాల, మహార్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, అశాస్త్రీయంగా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 లను పునః సమీక్షించాలనే ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 20 శాతానికి పెంచాలని, దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, న్యాయస్థానాల్లో రాజ్య సభలో రిజర్వేషన్లు అమలుకోసం దళితులంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ప్రకటన లో తెలిపారు. నవంబర్లో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి మాల సోదరులంతా సిద్ధం కావాలని కోరారు.

## బాధితురాలిని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన అడ్డాకుల మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజా గోరి, అడ్డాకుల మండల బీఆర్ఎస్ యువ నాయకుడు జహంగీర్ గోరిల మాతృమూర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో చికిత్స పొందుతున్న ఆమెను శుక్రవారం అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి ఆమె స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థని తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రంగన్న గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల టౌన్ ప్రసిడెంట్ బొడ్డు రమేష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బి. శ్రీనివాస్ రెడ్డి, హరిజన్ ఆశన్న, చాంద్ గోరి తదితరులు ఉన్నారు.

## అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం హర్షనీయం - ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్

**పాలమూరు సూర్య న్యూస్:** క్రికెట్ క్రీడారంగంలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అజహారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం హర్షనీయమని తెలంగాణ ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రప్రభుత్వం మంత్రివర్గంలో ముస్లింలకు సముచిత స్థానం కల్పించడం పట్ల తెలంగాణ రాష్ట్రంలోని ముస్లింలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ముస్లిం రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి అంతర్జాతీయ క్రికెట్ ఆటగాడు అజహారదీన్‌కు తన మంత్రివర్గంలో తీసుకోవడం పట్ల ఆల్ మే వ రాష్ట్ర శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు సమీకరించి పరిష్కారానికి కృషిచేయాలని సందర్భంగా మంత్రి అజాహారుద్దీన్ కి ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి.



**అచ్చంపేట. సూర్యన్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కుమనిషిగా పేరు గాంచిన స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ సమాజ సేవకు దేశ ప్రయోజనాలకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కపిలవాయి శేఖర్,అచ్చంపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్,సీనియర్ నాయకులు విష్ణు,శంకర్ నాయక్,గౌస్ నర్సింహారెడ్డి, పర్వతాలు, వెంకటేష్ గౌడ్, బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు





**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గ శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట జనరల్ సెక్రెటరీ వడ్డేపల్లి దేవేంద్ర, జిల్లా మహిళ అధ్యక్షురాలు నాగాశిరోమని గద్వాల యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ గట్టు శ్రీను అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ నవాజ్ కాంగ్రెస్ పార్టీ శాంతినగర్ టౌన్ ప్రెసిడెంట్ చిన్నబాబు, అయిజ టౌన్ మహిళ అధ్యక్షురాలు సులోచనమ్మ, మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మొయినుద్దీను, ఓబులేష్, నగేష్, అశోక్, తదితరులు పాల్గొనారు.

## రాయిచేడు గ్రామంలో బాధిత రైతుకు పరామర్శ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని రాయిచేడు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో రైతు వీరయ్యకు చెందిన మూగజీవాలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల తహసీల్దార్ అద్దంకి సునీత శుక్రవారం బాధిత రైతు ఇంటికి వెళ్లి ఆయనను నేరుగా పరామర్శించారు.రైతు ఎదుర్కొన్న నష్టాన్ని స్వయంగా పరిశీలించిన ఎంఆర్ఓ సునీత, మృతి చెందిన మూగజీవాల వివరాలను సేకరించి అంచనా వేశారు. ఆమె మాట్లాడుతూ, "రైతు నష్టంపై పై అధికారులకు నివేదిక పంపించి ప్రభుత్వపరంగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటాము," అని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె రైతు వీరయ్యను ధైర్యం చెబుతూ, ప్రభుత్వమే రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ మాట్లాడుతూ దేశం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని ఆయన కొనియాడారు దేశంలోని అనేక సంస్థానాన్ని భారతలో పలికిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎం సువర్ణ, ఉపాధ్యాయులు భాస్కర్, రామకృష్ణ, అనుష, రేణుక, జీత, సబిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ గుర్తింపు



**జడ్చర్ల రూరల్ ,సూర్య న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ఆంగ్లం విద్యార్థులు ఐఐటీ మద్రాస్ నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ లో ప్రతిభ కనబరచారు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా 10వ తరగతి విద్యార్థులు "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) మరియు డేటా సైన్స్" కోర్సును ఎనిమిది వారాలపాటు ఆన్‌లైన్ ద్వారా పూర్తి చేశారు. తదుపరి నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ సర్టిఫికెట్‌లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ సమక్షంలో విద్యార్థులు సర్టిఫికెట్‌లను కలెక్టర్ కార్యాలయం లో అంద చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు ఐఐటీ స్థాయి శిక్షణలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడం అభినందనీయం. ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం. ఇలాంటి అవకాశాలు ప్రతిభావంతమైన విద్యార్థులకు అందించాలన్నారు. జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవి హెడ్‌మాస్టర్ మారేపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శశిధర్, మల్లికార్జున్, తాహేర్ విద్యార్థులు అంబికా, సుప్రియ జయశ్రీ, గీత, శశికుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.

## యు-డైస్ డేటా ఎంట్రీపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన.

### విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని విద్యా వనరుల భవనంలో శుక్రవారం యు-డైస్ ప్రణాళికపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి సమన్వయకర్త స్వామి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలు యు-డైస్ ఫ్రేమ్‌వర్క్ కింద ఖచ్చితమైన డేటాను నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదని సూచించారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు యు-డైస్ సిస్టంపై అవగాహన పెంచుకొని, పాఠశాల సమాచారాన్ని సక్రమంగా ఎంట్రీ చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు రాము, ఈశ్వర్, శివలింగం, అలాగే ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పలువురికి గాయాలు

**జినపల్లి సూర్య న్యూస్ :** ప్రమాదవశాత్తు విద్యుత్తు షాకు తగిలి ఒకరికి తీవ్ర గాయాలు మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది ఎందుకు సంబంధించి వివరాలు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో మొదటి అంతస్తు స్లాపు వేయడం కొరకు ఐరన్ రాడ్లను అల్లుతున్న క్రమంలో ఒక కార్మికుడు రాడ్లను పైకి ఎత్తే క్రమంలో పక్కనే ఉన్న 33 కెవి హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగలడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు ఈ సంఘటనలో సాయినుపల్లి గ్రామానికి చెందిన సీనుకు తీవ్ర గాయాలయ్యాయి మరో ఇద్దరు కార్మికులు బిజినపల్లి కి చెందిన చెన్నయ్య పోలేపల్లికి చెందిన యాదయ్యకు స్వల్ప గాయాలయ్యాయి స్థానికుల సహాయంతో 108 సమాచారం ఇవ్వడంతో వారిని నాగర్కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఆటో డి ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

**బిజినాపల్లి సూర్య న్యూస్ :** ఆటోను ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టిన సంఘటనలో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని వట్టెం గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది ఇందుకు సంబంధించి వివరాలు హైదరాబాదు నుండి వనపర్తికి వెళుతున్న ఆర్టీసీ బస్సు నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి తన ఆటోలో బిజినపల్లి నుండి వట్టెం వైపు వెళుతున్న క్రమంలో బస్సు ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఆటో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

## వేరుశనగ పంట మొలక శాతం, పెరుగుదలపై అధికారులు, శాస్త్రవేత్తల పరిశీలన



**లింగాల, సూర్య న్యూస్:** మండలంలోని మాడాపూర్, మక్దంపూర్ గ్రామాల శివారులో రైతులు సాగుచేస్తున్న వేరుశనగ పంట పొలాలను పాలెం వ్యవసాయ పరిశోధనా కేంద్ర శాస్త్రవేత్తలు, అచ్చంపేట ఏడిఏ చంద్రశేఖర్ లతో కలిసి శుక్రవారం సందర్శించినట్లు మండల వ్యవసాయ అధికారి గుండురు అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (ఎన్ఎంఈఓ) లో భాగంగా ఆయిల్ సీడ్స్ పథకం ద్వారా (వీసీసీ -పిఏసిఎస్ అంబటి పల్లి) ద్వారా రైతులకు పంపిణీ చేసిన జిజెజి- 32 రకం వేరుశనగ విత్తనాల మొలక శాతం, పంట పెరుగుదల, మరియు పంట స్థితి వంటి అంశాలను పరిశీలించి రైతుల నుండి వివరాలను సేకరించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్, సూరాపూర్ వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిల భవనాల తొలగింపుకు కలెక్టర్ కు వినతి

### ఊట్కూర్‌లో ప్రజా అవసరాల కోసం కొత్త కార్యాలయాల ఏర్పాటు కోరిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని సిపిఎస్ వద్ద శుక్రవారం గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎం. భరత్ కుమార్ వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో నిరుపయోగంగా, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను తొలగించి, ప్రజా సంక్షేమానికి ఉపయోగపడే కార్యాలయాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వినతి పత్రంలో పేర్కొన్న భవనాలు ప్రభుత్వ ఆసుపత్రి పాత భవనం, గురుకులం కోసం నిర్మించిన అదనపు తరగతి గదులు, పోలీస్ క్వార్టర్స్, ఆర్టీసీ బస్టాండ్, ప్రసూతి భవనం (ఆసుపత్రి వెనుక భాగంలో) ఈ భవనాలు ప్రస్తుతం వినియోగంలో లేవని, శిథిలంగా మారి ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయని భరత్ కుమార్ వివరించారు. వాటి స్థానంలో ప్రజలకు అవసరమైన కార్యాలయాలు, సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని స్వీకరించి, సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరా గాంధీ కూడలిలో ఇందిరా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ పాలనలోనే బీద బడుగు బలహీన వర్గాలకు ఇల్లు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మళ్లీ ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామంలో ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు కంచరి హరీష్ కొత్తపల్లి మాజీ సర్పంచ్ రాజు, రామకృష్ణారెడ్డి, పోలమోని రామకృష్ణ, కాటే కొండ ఆంజనేయులు, జంగిడి జంగిడి రవి, జంగిడి శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి, పెంట మీద రాఘవేందర్, రఘు ట్రెసన్, గూబ చెన్నయ్య, జి. గోవర్ధన్, అల్లా బకాష్, గొల్ల ఆంజనేయులు, గొల్ల రాజు, మంగలి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు ఊట్కూర్‌లో కమిటీ ఏర్పాటు

### బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం మొత్తం భాగస్వామిగా ఉండాలి విజన్ ఎన్‌జీఓ, పంచాయతీ అధికారులు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణకు దోహదపడేలా బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజన్ ఎన్‌జీఓ జిల్లా కోఆర్డినేటర్ చాపలి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు, 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు వివాహాలు చేయరాదని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు లేని ఊట్కూర్‌ను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ, బాలల హక్కుల సంరక్షణకు సమాజం మొత్తం ముందుకు రావాలని, ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం భాగస్వామిగా ఉండాలని సూచించారు.కమిటీ చైర్మన్‌గా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, కన్వీనర్‌గా అంగన్వాడీ టీచర్ జయను ఎంపిక చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, పోలీసు సిబ్బంది తదితరులు సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ స్టాఫ్ శైలజ, గోవర్ధన్, కిరణ్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానపాడు మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ పటేల్ జయంతి వేడుకలు...

### కులమతాలకు అతీతమైన నాయకత్వం చేసిన మహనీయుడు



**అలంపూర్ సూర్య న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జోగులాంబ గద్వాల్ జిల్లా మానోపాడు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూత్ సభ్యులతో కలిసి 2కే రన్ నిర్వహించారు. యువకులు కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడి వారిని స్ఫూర్తిగా తీసుకుంటామని తెలిపారు.

## సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐజలో ఘనంగా 'రన్ ఫర్ యూనిటీ'



**ఐజ సూర్య న్యూస్ :** భారత ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఐజ పట్టణంలో శుక్రవారం "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పరుగులో స్థానిక యువత, విద్యార్థులు, రాజకీయ నాయకులు, పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని దేశ ఐక్యత సందేశాన్ని చాటారు. స్థానిక అయ్యప్ప స్వామి టెంపుల్ నుండి ప్రారంభమైన ఈ పరుగు పట్టణంలోని టీ రోడ్ వరకు ఉల్లాసంగా సాగింది. ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలోనే దేశం బలంగా, పురోగమిస్తోంది. దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ షేక్షావలి ఆచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

### జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు



**అమరచింత, సూర్య న్యూస్:** స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క 150వ, జయంతి సందర్భంగా అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఎం. ప్రభాకర్, విజయ్, సూరి, దిలీప్, పాండు, తెలుగు తిరుమలేష్, పోలీసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లబాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

### మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్



**లింగాల, సూర్య న్యూస్:** స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, భారతదేశాన్ని ఏకతాటిపై నిలిపిన మహోన్నత నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ అన్నారు. జాతీయ స్వేచ్ఛ కోసం పోరాడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం ఆయన జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా శుక్రవారం లింగాలలో ఘనంగా జరుపుకున్నారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షుడు ఇల్లేందుల శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణు చారి, ఓ బీసీ మండల అధ్యక్షులు హేమంత్ కుమార్, జనరల్ సెక్రటరీ సైదులు, సీనియర్ నాయకులు మహేష్, కిషోర్, పానుగంటి శివయ్య, బలు, సూర్య, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం

**నాగర్‌కర్నూల్, ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జే. రామచంద్రరెడ్డి సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, వెంకటశెట్టి, రాంచందర్ రావు, సురేందర్, మల్లయ్య గౌడ్, శ్రీనివాసులు, ప్రభాకర్ తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.



## సమైక్యత స్ఫూర్తి సర్దార్ పటేల్ నాగురావు నామాజీ, సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దేశ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రతంగ్ పాండు రెడ్డి అన్నారు.ఆయన జయం జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ ,నాయకులు రఘువీర్ యాదవ్,నందు నామాజీ,సిద్ది వెంకట్రాములు,మదన్, ఆశప్ప,మిర్చి వెంకటయ్య, సై దప్ప,గోపాల్ యాదవ్ శ్యాంసుందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**మక్తల్ సూర్యన్యూస్:** పట్టణ కేంద్రంలోని రాయచూర్‌రోడ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్గ్‌లో జయంతి వేడుకలు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఏబీవీపీ, బీజేపీ, బీజేవైఎం,పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగిద్దాం : ఎస్సై నందికర్



**మల్దకల్ సూర్య న్యూస్ :** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగిద్దామని ఎస్సై నందికర్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో గాంధీ చౌక్ నుంచి బస్టాండ్ వరకు ఎస్సై నందికర్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రన్ ఫర్ యూనిటీ ముఖ్య ఉద్దేశం. పరుగులు పాల్గొన్న ప్రతి ఒక్కరు దేశ ఐక్యతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, పటేల్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మంచి పౌరులుగా ఎదగాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు, మాజీ ఎంపిటిసి ఎలుక వెంకటన్న, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా"రన్ ఫర్ యూనిటీ : ఎస్ఐ విక్రమ్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** భారతదేశ తొలి ఉప ప్రధాని,ఇండియన్ బిస్మార్క్,భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ,జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో"రన్ ఫర్ యూనిటీ"(దేశ ఐక్యత కోసం పరుగు)నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ నేటి యువతరం విద్యార్థులు సర్దార్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని,మండల తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో జయరాం నాయక్,ఎంఈఓ నాగ్యా నాయక్ లతో కలసి జెండా ఊపి రన్ ఫర్ యూనిటీ,2కే రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ2కే రన్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి యన్మన్ గండ్ల గేటు వరకు కొనసాగింది. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ జనార్ధన్, హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు,కానిస్టేబుల్స్ భాస్కర్, లోకేష్, అశోక్, శెట్టి నాయక్, కృష్ణ, సరిత, శిరీష, అధిక సంఖ్యలో యువత, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రంను పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని కావున రైతులు దళారులకు వరి అమ్మ వద్దని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాల్ వరికి రూ,,2389/-, సాధారణ క్వింటాల్ వరికి రూ,,2369/-ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్రాములు, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, మల్లికార్జున్, మద్దూరు మండల తాహాశీల్దార్ మహేష్ గౌడ్,ఎంపీడీవో శ్రీధర్, పిఎసిఎస్ సీఈవో మురారి, భాస్కర్ గౌడ్, తిరుమలేష్, శ్రీకాంత్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మేడికొండ గ్రామ చర్చి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం మేడికొండ గ్రామం కొత్త కాలనీలో భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా యం.బి.పేనుయేలు చర్చి నూతన ఆలయ నిర్మాణం కోసం అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకా పురం రాముడు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతికి మారుపేరుగా ఉన్న క్రీస్తు చర్చి ఆలయ నిర్మాణం కొరకు సహాయం చేయడం అనేది నాకు చాలా సంతోషకరమైన విషయం అని ప్రజలలో శాంతి సమాధానాలు కలగాలి అంటే క్రీస్తును అనుసరిస్తే బాగుంటుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్క ఆలయాలకు ఆయా కార్యక్రమాలను బట్టి ఇలా ఇవ్వడం ప్రజలలో భక్తిని పెంపొందించే దిశగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు జానయ్య, భాస్కర్, మహేష్, ఆంజనేయులు, ఆనందం, నాగరాజు, క్యాసారం, రత్నం, గట్టన్న, రాజు సంఘం పెద్దలు, సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల ముఖ్య నాయకుల సమావేశం



**ఐజ సూర్య న్యూస్ :** ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ నిర్మాణ పద్ధతులు, మరియు వాటి నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత, కళ మరియు శాస్త్రం. భవన నిర్మాణంలో నిర్మాణ కార్మికులు ముఖ్యపాత్ర పోషిస్తారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం భారతదేశం లో భవన నిర్మాణం మరియు ఇతర నిర్మాణ కార్మికుల చట్టం 1996 ఉంది. ఇందులో వారి ఉపాధి, భద్రత, ఆరోగ్యం, మరియు సంక్షేమం కోసం చర్యలు ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టం ప్రకారం సంక్షేమ బోర్డుల ద్వారా కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయాలని అవసరం ఉంది. భవన నిర్మాణం కార్మికులతో సమావేశం ముఖ్యంగా వారి సంక్షేమ పథకాలు అమలులో ఉన్న పరిస్థితులు, ఆకస్మిక పరిస్థితుల్లో సాయం, వారి భద్రత, ఉద్యోగ హక్కులు, మరియు సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశాములో కార్మికుల సమస్యలను తెలుసుకుని, అమలుపై, అనుమతులు, మరియు కార్మికులకు అవసరమైన సదుపాయాల పెంపుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి అనుకు రాకేష్ విశ్వనాథ్ శివ ప్రతాప్ ప్రసాద్ టి వీరేష్ మున్నా దిలీప్ వీరేంద్ర వినయ్ ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంను సందర్శించిన మండల విద్యాధికారి రవీంద్ర బాబు



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంను మండల విద్యాధికారి రవీంద్ర బాబు సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో, ఎస్ ఏ 1 ఎగ్జామ్స్ పరిశీలన, ఎస్ఎస్సి లో 100% రిజల్ట్స్ రావడానికి ప్రయత్నం చేయాలి.టీచర్స్ అందరు సమయపాలన పాటించాలి.వసతి గృహములో ఉన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. మెనూ ప్రకారం భోజనం రుచిగా, శుభ్రంగా వడ్డించాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కస్తూర్బా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ గోమతి పాల్గొన్నారు.

## ఐజలో వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు రెండు రోజుల శిక్షణ పూర్తి



**ఐజ సూర్యన్యూస్:** రాబోయే ధాన్యం కొనుగోళ్ల సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు, ఐజ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గురు, శుక్రవారాల్లో మహిళా సమాఖ్య భవనంలో రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శిక్షణ అందించినవారిలో సీఆర్‌పీలు ఖాజామ్మ మరియు అలివేలు. శిక్షణ పొందినవారిలో సెంటర్ నిర్వాహకులు, కొనుగోలు కమిటీ సభ్యులు, సెంటర్ ఇన్‌చార్జులు, మరియు ట్యాబ్ ఎంట్రీ పర్సన్‌లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వడ్ల కొనుగోలు ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలు, ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతాన్ని గుర్తించడం, రైతులకు చెల్లింపుల విధానం, ఆన్‌లైన్‌లో ట్యాబ్ ఎంట్రీ చేయడంలో మెళకువలు మరియు కేంద్రాల వద్ద సక్రమమైన ఏర్పాట్ల గురించి వారికి పూర్తిగా వివరించారు.ఈ సందర్భంగా ఏపీఎం (అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్) జయాకర్ మాట్లాడుతూ, శిక్షణ పొందిన నిర్వాహకులందరూ ఈసారి కొనుగోలు కేంద్రాలను అత్యంత సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. "రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి, నిర్దేశించిన సమయంలో చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలి. ఏ లోపాలకు తావు ఇవ్వకుండా కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలి" అని స్పష్టం చేశారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని, రైతులతో మర్యాదగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జయాకర్‌తో పాటు సీసీలు (క్లస్టర్ కో-ఆర్డినేటర్లు) సుదర్శన్ మరియు ఆంజనేయులు పాల్గొన్నారు. వారు కేంద్రాల నిర్వహణపై నిర్వాహకులకు పలు విలువైన సలహాలు, సూచనలు అందించారు.

## పేదరిక నిర్మూలన కోసం కషి చేసిన ఇందిరమ్మ - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్




**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక క్లాక్ టవర్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. సర్దార్ వల్లభబాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా తన హయాంలో రాజభరణాలు రద్దు చేశారని.. బ్యాంకులను జాతీయం చేసి ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మల్లు నరసింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అమరేందర్ రాజు, సిరాజ్ ఖాద్రీ, రాఘవేందర్ రాజు, సాయిబాబా, రాకేష్ పటేల్, కంచిమి లక్ష్మణ్, రాములు యాదవ్, తాహెర్, నాగరాజు, అబ్దుల్ హక్, పీర్ సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**మహబూబ్ నగర్ ( వనపర్తి) సూర్య ప్రతినిధి:** స్వతంత్ర భారత దేశంలో 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత దేశ నిర్మాణంలో కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. యువత కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. మాజీ ఉప ప్రధాని, భారత దేశ హెూం శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవార ఉదయం వనపర్తి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్డీఓ కార్యాలయ చౌరస్తా ద్వారా పాలిటెక్నిక్ మైదానం వరకు సాగిన సమైక్యత దినోత్సవం 2కిలోమీటర్ల పరుగు ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి జెండా ఊపి రన్ ప్రారంభించారు. అనంతరం 2కె రన్ విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్, ఎస్పీ అభినందనలు తెలిపారు. అడిషనల్ ఎస్పీ ఎ .ఆర్.వీరారెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డి.ఎఫ్. ఒ కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత రన్ లో పాల్గొన్నారు.

## జాతీయ ఏకతా దివస్ కార్యక్రమం నిర్వహించిన పోలీస్ సిబ్బంది.





**రేవల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం జాతీయ ఏకతా దివస్ సందర్భంగా రేవల్లీ పోలీస్ స్టేషన్‌లో ఏకతా దివస్ కార్యక్రమం నిర్వహించబడింది. దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీక అయిన భారత మాజీ ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకుల కు, పోలీస్ సిబ్బంది అందరి చేత జాతీయ ఏకతా ప్రమాణం చేయించబడింది. అనంతరం సిబ్బందికి దేశ ఏకతా, సౌభ్రాతృత్వం, సామరస్యంపై ప్రసంగం చేయబడింది. ఇందులో బాగంగా రేవల్లి కొత్త తహసీల్దార్ ఆఫీసు బిల్డింగ్ నుండి రేవళ్ళి పోలీసు స్టేషన్ వరకు నిర్వహించిన 1 కిలోమీటర్ పరుగు పందెం లో పలువురు పాల్గొన్నారు. వారిలో విజేతలు గా రహీమ్, కీర్తన, చందు లు నిలిచారు. వారికీ ఎస్ఐ రజిత బహుమతి షీల్డు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రజిత, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, ఆంజనేయులు, రేవల్లీ పోలీస్ స్టేషన్ సిబ్బంది అంతా పాల్గొన్నారు.

## ఘనంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరులో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పి నారాయణరావు అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా. ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ఉక్కు మనిషిగా ఎలా కీర్తింపబడ్డారో తెలిపారు. విద్యార్థుల మనోభావాలను వక్రృత్వ రూపంలో స్పీచ్ గానే ఉపాధ్యాయులు బయటపెట్టే ఇలాంటి కార్యక్రమాలు పలువురికి స్ఫూర్తిదాయకం అవుతాయని పాఠశాల ఉపాధ్యాయులు గౌరీశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి,రాజేందర్,జగదీశ్వర చారి ,స్వప్న,బి కే వెంకటేష్ ,రామకృష్ణ , జయరాజు,ఎన్ సుధాకర్, యువరాజు , దివ్యభారతి, మల్లేశ్వరి , జిటి కవిత పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది.


## విజయ్ కాటన్ మిల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండలపరిధిలోని తిప్రాస్‌పల్లి గ్రామ సమీపంలోని విజయ్ కాటన్ మిల్‌ను శుక్రవారం జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. మిల్లులో ఉన్న రైతులతో మాట్లాడి, పత్తిని ఎలా అమ్మడానికి తీసుకువచ్చారో వాకబు చేశారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని మిల్‌కు వచ్చామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మిల్లులో పత్తి తుకాలు, కంప్యూటర్‌లో కొనుగోళ్ల వివరాలను పరిశీలించారు. రైతులు యాప్‌ను వినియోగించుకుని పత్తిని మద్దతు ధరకు విక్రయించి లాభపడాలని ఆమె సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మరింత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో తహసిల్దార్ చింత రవి, వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

## విచారణ ఖైదీల బెయిల్ విషయంలో కుటుంబ సభ్యుల అభిప్రాయం తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**మహబూబ్ నగర్ (వనపర్తి) సూర్య ప్రతినిధి:** ఆర్థిక స్థోమత లేని కారణంగా హామీ పత్రం డబ్బులు చెల్లించలేని విచారణ ఖైదీల బెయిల్ విషయంలో వారి కుటుంబ సభ్యుల అభిప్రాయాలు సైతం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం జిల్లా స్థాయి సాధికార కమిటీ వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కాగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి తనక్యాంపు కార్యాలయంలో హాజరయ్యారు. మిగిలిన కమిటి సభ్యులలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజనీ, మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ రవి కుమార్ తమ తమ కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ రోజు విచారణలో నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైదీలకు బెయిలు లభించినప్పటికి ఆర్థిక స్తోమత లేని కారణంగా హామీ పత్రంఇవ్వలేని (7) మంది ఖైదీలపై జిల్లా స్థాయి కమిటిలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంతమంది ఖైదీలకు వారి కుటుంబ సభ్యులు స్యూరిటీ ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని రిమార్కులో నమోదు చేస్తున్నారని, అలాంటి వారి కుటుంబ సభ్యులను సైతం కమిటి ముందుకు పిలిచి అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉంటుందని జైలర్ కు సూచించారు. సాధికార కమిటికమిటి ద్వారా ఎవరికైతే హామీ పత్రం డబ్బులు మాఫీ చేసి జైలు నుండి విడుదలకు అనుమతించడం జరుగుతుందో అలాంటి వారిని విడుదలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## శ్రీ కురుమూర్తి స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** పేదలతిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని తెలంగాణ రాజ్యాధికారపార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శుక్రవారం శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు కొండపైగల ముఖద్వారం వద్ద ఆలయ అర్చకులు ఎమ్మెల్సీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా స్వామివారి ప్రధానాలయంలో శ్రీ కురుమూర్తి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీకి శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆలయ విశిష్టతను వివరించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సంతోషంగా జీవించాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట టిఆర్పి నేతలు, పాలక మండలి సభ్యులు నాగరాజు, కమలాకర్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటా

### - శాసనమండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి




**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** పిఆర్‌టియుటిఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా సర్వసభ్య సమావేశం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీ దొడ్ల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మల సురేందర్ రెడ్డి తనకార్యదర్శి నివేదికను సమర్పించారు తర్వాత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవ శాసనమండలి సభ్యులు దామోదర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా వినడం జరిగింది, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిఆర్‌టియుటిఎస్ నాయకులు కలిసి వస్తే ముందుండి ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకువెళ్లి అన్ని సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు మనమంతా ఒకే కుటుంబ సభ్యుల వలె కలిసి ఉందామని తెలిపారు మా మొదటి ప్రాధాన్యత విద్యారంగం, అని, సమాజంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లో ఎ లాంటి సమస్యలు లేకుండాపనిచేసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమస్యలు లేని విద్యా రంగ వ్యవస్థను తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని చెప్పారు,నాగర్ కర్నూల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తున్నామని పేర్కొన్నారు. పిఆర్టియు టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకరి భిక్షంగా గౌడ్ మాట్లాడుతూ 2010 కంటే పూర్వము నియమితులైన ఉపాధ్యాయులకు %ుజు% అవసరం లేకుండా నిర్ణయం వచ్చేలా సంఘం కృషి చేస్తుందని తెలిపారు, ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ ప్రకారం రావలసిన అన్ని రకాల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు,డిసెంబర్ 9 వరకు %ూ=జ% ప్రకటించకపోతే ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ బిచ్య నాయక్, జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ బలమూరు రామచంద్రరావు, జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ సూర్య శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ప్రాథమిక కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగింది.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలి

### - జిల్లాలో ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం
### - పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషిచేసి ఉక్కుమనిషిగా పేరుగాంచిన దేశ తొలిఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పిలుపునిచ్చారు. దేశ తొలి ఉప ప్రధానిగా, కేంద్ర హెూం శాఖ మంత్రిగా పనిచేసిన భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా గద్వాల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పీ.శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఎస్పీ కార్యాలయం నుంచి రైల్వే ఫ్లైఓవర్, అంబేద్కర్ చౌరస్తా, కృష్ణవేణి చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వరకు అధికారులు, పెద్ద ఎత్తున విద్యార్థులు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, వివిధ భాషలు మాట్లాడే ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు పలు రకాలుగా ఉన్నప్పటికీ వారి ఆచార, వ్యవహారాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంగా జీవిస్తున్నామన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి వివిధ రాష్ట్రాలు, సంస్థానాలుగా విడిపోయి ఉండేవని, మన దేశాన్ని ఒక్కటిగా చేయాలనే దృఢ సంకల్పంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాదీసులను ఒప్పించి అన్ని సంస్థానాలను భారతయూనియన్‌లో కలిసేలా చేశారన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మనిషి జీవితంలో ఎదగాలంటే దృఢ సంకల్పాన్ని అలవర్చుకోవాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ నిరూపించారని పేర్కొన్నారు. దేశంలోని 560 సంస్థానాలను భారత యూనియన్లో విలీనం చేసేందుకు ఆయన తీసుకున్న చర్యల వల్లనే నేడు మన దేశం శాంతి, సౌభ్రాతృత్వాలతో విరాజిల్లుతోంద న్నారు. ఆయన చేసిన సేవలు, ఉక్కు సంకల్పానికి గుర్తుగా 150 వ జయంతిని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు కూడా పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి జీవితంలో ఏదైనా సాధించాలంటే పటేల్ లాంటి సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు, కార్యక్రమానికి విచ్చేసిన వారందరితో పాటు విద్యార్థులచే ఐక్యత, డ్రగ్స్ నివారణపై వేరువేరుగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అదనపు ఎస్పీ.శంకర్, డీఎస్పీ మొగిలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, సిఐలు, ఎస్సైలు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## నేటి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ పిలుపు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో శనివారం జరగనున్న చలో హైదరాబాద్ ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని పెద్దకొత్తపల్లి మండల నాయకులు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మహాజన సంఘర్షణ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జస్టిస్ బి.ఆర్. గవాయి గారిపై జరిగిన దాడి దురదృష్టకరం. దానికి నిరసనగా జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి మాదిగ బిడ్డ పాల్గొని ఐక్యతను చాటుకోవాలి అని పిలుపునిచ్చారు.నాయకులు ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం నుంచి సభ్యులు హాజరై ఆత్మగౌరవ ర్యాలీని ఘనవిజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మహాజన సంఘర్షణ సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757